తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

వరంగల్ - ఆదిలాబాద్

హన్మకొండ | జనగాం | ములుగు | నిర్మల్ | మంచిర్యాల | ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి | కొమురం భీం ఆసిఫాబాద్ | మహబూబాబాద్

మంగళవారం 2 డిసెంబర్ 2025

పేజీలు : 08




## కాంగ్రెస్‌లో భారీ పోటీ

### ఆత్మకూరులో బుజ్జగిస్తున్న నేతలు..



- పరేషాన్ అవుతున్న అభ్యర్థులు
- బిఆర్ఎస్ అభ్యర్థులు ముందస్తు ప్రచారాలు
- బిజెపి కుస్తీ..
- మండలంలో వేడెక్కిన రాజకీయం

**ఆత్మకూర్, డిసెంబర్ 1 (జనం సాక్షి) :** సర్పంచి ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఒక్కొక్క గ్రామంలో ఐదు నుంచి 20 మంది ముందుకు రావడంతో కాంగ్రెస్ పార్టీలో అభ్యర్థులు ఎంపిక చేయడం తలనొప్పిగా మారింది. పరకాల నియోజకవర్గం లో ఆత్మకూరు మండలం కాంగ్రెస్కు కంచుకోట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధితోపాటు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అవినీతి రహిత పాలన అందించడంతోపాటు ఆదర్శంగా అభివృద్ధి చేస్తున్నారు. కూడా చైర్మన్ జన్మస్థానం ఆత్మకూర్ మండల కేంద్రం కావడంతో పాటు జిల్లా పార్టీ అధ్యక్షులుగా ఇనగాల వెంకటరామిరెడ్డి ఇటీవలనే ఎన్నికయ్యారు. కాంగ్రెస్కు ప్రజలు బ్రహ్మరథం పడుతుండడంతో టికెట్ వస్తే చాలు సర్పంచ్ అయిపోతామని కాంగ్రెస్ రేణులో బలమైన నమ్మకం ఏర్పడింది. దీనితో ఒక్కొక్క గ్రామంలో సర్పంచ్ గా పోటీ చేసేందుకు ఐదు నుంచి 20 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్ పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ ప్రకాష్ రెడ్డి ఆదేశాలను సారం చొరవ తీసుకొని పోటీ పడుతున్న అభ్యర్థులు బలమైన అభ్యర్థిని ఎంపిక చేస్తున్నారు. మిగతా వారికి నామినేట్ పదవులు అందివస్తాయని బుజ్జగిస్తున్నారు. ఆత్మకూరు మండలం కాంగ్రెస్ కంచుకోట కావడంతో పాటు ఇద్దరనేతల ఆశీస్సులతో అఖండ మెజార్టీ సాధిస్తామంటూ అభ్యర్థులు పోటీ పడుతున్నారు. టిఆర్ఎస్ అభ్యర్థులు ముందస్తు ముమ్మర ప్రచారాలను నిర్వహించుకుంటున్నారు. పరకాల మాజీ ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డి ఆదేశాలనుసారం అప్పుడే ప్రచారాలను మొదలుపెట్టారు. ఆత్మకూరు మండలం మూడవ విడత కావడంతో బిజెపి శ్రేణులు సర్పంచ్ అభ్యర్థుల కోసం ప్రయత్నాలు ముమ్మరం చేశారు. టిఆర్ఎస్ బిజెపి కలిసి పోటీ చేస్తే ప్రజల్లో తప్పుడు సమాచారం పోతుందని రాబోయే శాసనసభ ఎన్నికల్లో బిజెపికి నష్టం వాటిల్లుతుందని బిజెపి నేతలు చర్చించుకుంటున్నారు. హిందువుల సంక్షేమం కోసమే బిజెపి పార్టీ పనిచేస్తుంటే, మైనార్టీలకు పెద్దపీటవేస్తే టిఆర్ఎస్ పార్టీతో పొత్తు పెట్టుకుంటే గత ఎన్నికల్లో టిఆర్ఎస్ బిజెపి ఒకటే అని సంకేతం వల్లనే కాంగ్రెస్ ఎమ్మెల్యే గెలిచారని బిజెపి నేతలు చర్చించుకుంటున్నారు. ఓడిన గెలిచినా కూడా బిజెపి ఒంటరిగానే పోటీ చేయాలని బిజెపి నేతలు బలంగా పట్టుబడుతున్నారు. సర్పంచి ఎన్నికల్లో టిఆర్ఎస్ కు సర్పంచ్ అవకాశం ఇచ్చి బిజెపికి ఉపసర్పంచి అవకాశం ఇస్తామనడం సరైనది కాదు అని మండల బిజెపి శ్రేణులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆత్మకూరు మండలంలో ఎమ్మెల్యే అండదండలు, కూడా చైర్మన్ ఆశీస్సులతో కాంగ్రెస్ జెండాలు ఎగురవేస్తామని కాంగ్రెస్ శ్రేణులు నూతన ఉద్దేశంతో పరుగులు తీస్తున్నారు.



## నామినేషన్ పత్రాలను ఎప్పటికప్పుడు క్షుణ్ణంగా పరిశీలించాలి

- వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద

**నల్లబెల్లి, డిసెంబర్ 01 (జనంసాక్షి):** నామినేషన్ పత్రాలను ఎప్పటికప్పుడు క్షుణ్ణంగా పరిశీలించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద అధికారులకు సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నామినేషన్ దరఖాస్తుదారులను ఇబ్బందులకు గురి చెయ్యొద్దని తెలిపారు. నామినేషన్ వేయడానికి నేడు చివరి రోజు కావడంతో సాయంత్రం ఐదు గంటల లోపు నామినేషన్ కేంద్రాలలో ఉండాలని తెలియజేశారు. నిమిషం ఆలస్యమైనా నామినేషన్ కేంద్రాలలోకి అనుమతించబడదని పేర్కొన్నారు. నామినేషన్ వేసే అభ్యర్థి వెంట ఒకరు లేదా ఇద్దరు మాత్రమే వెళ్లాలని సూచించారు. కలెక్టర్ వెంట జడ్పీ సీఈవో రామిరెడ్డి, ఆర్డీవో ఉమారాణి, తహసిల్దార్ ముప్పు కృష్ణ, ఎంపీడీవో శుభనివాస్ ఉన్నారు.



## సీఎం సభాస్థలిని పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

**ఆదిలాబాద్ ప్రతినిధి, (జనంసాక్షి):** ఈ నెల 4వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటన నేపథ్యంలో సోమవారం ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో సభ ఏర్పాట్లను, ఏరోడ్రమ్ గ్రౌండ్లో హెలిపాడ్ ఏర్పాట్లను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తో కలిసి పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేసిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా. పాల్గొన్న అదనపు కలెక్టర్లు శ్యామలాదేవి, రాజేశ్వర్, అధికారులు, తదితరులు. పాల్గొన్నారు.

## హెచ్ఐవీపై చైతన్యం చేయాలి

- జిల్లా ప్రిన్సిపల్ జడ్జి పట్టాభి రామారావు డిఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య
- ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా ర్యాలీ

హనుమకొండ ప్రతినిధి డిసెంబర్ 1 (జనంసాక్షి) : ప్రజలలో హెచ్ఐవి పై నిరంతరంగా అవగాహన కల్పిస్తూ అపోహలను తొలగిస్తూ చైతన్యవంతులను చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని హనుమకొండ ప్రిన్సిపాల్ జిల్లా జడ్జి డాక్టర్ కె పట్టాభి రామారావు అన్నారు.

వార్త మెయిన్ 7లో



### నర్సింగ్ విద్యార్థినిపై కెమికల్ దాడి



వార్త మెయిన్ 3లో

## నామినేషన్లను లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ రూరల్,డిసెంబర్1 (జనం సాక్షి) :** గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియను లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్మల్ గ్రామీణ మండలంలోని కొండాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలోని పంచాయితీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా నామినేషన్ల ప్రక్రియతో పాటు,ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించారు.అనంతరం నామినేషన్లు దాఖలు చేయడానికి వచ్చిన వారితో మాట్లాడుతూ నామినేషన్ కేంద్రంలో అన్ని వసతులు ఉన్నాయో లేవో వారిని అడిగి తెలుసుకున్నారు. నామినేషన్లు దాఖలు చేసే వారికి కుల ధ్రువపత్రాల జారి,బ్యాంకు ఖాతాలు తెరవడంలో ఏవైనా ఇబ్బందులు



ఉన్నాయేమో అడిగి తెలుసుకున్నారు.అభ్యర్థుల సహాయార్థం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని తెలిపారు. సిబ్బందితో హెల్ప్ డెస్క్ లో అందుబాటులో ఉంటూ అభ్యర్థులకు సమాచారం ఇవ్వడంలో సహాయపడాలన్నారు. అధికారులు ఖచ్చితంగా సమయపాలన పాటించాలని తెలిపారు. క్లస్టర్ లో ఇప్పటి వరకు దాఖలు అయిన సర్పంచ్,వార్డు సభ్యుల నామినేషన్ ల వివరాలు వారి నుంచి అడిగి తెలుసుకున్నారు.నామినేషన్ల ప్రక్రియ మొత్తం పారదర్శకంగా,ప్రశాంతంగా పూర్తి చేయాలని వివరించారు.నామినేషన్ల ప్రక్రియకు సంబంధించి అన్ని రకముల ఫారములను తగినన్ని అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు.దాఖలు అయిన నామినేషన్ల పత్రాలను జాగ్రత్తగా భద్రపరచాలని తెలిపారు. నామినేషన్ల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు.ఈ తనిఖీలో డిపిఓ శ్రీనివాస్,తహసిల్దార్ ప్రభాకర్, ఎంపీడీవో గజానన్,ఎన్నికల అధికారులు, సిబ్బంది,ఇతర అధికారులు,సిబ్బంది, తదితరులు ఉన్నారు

# రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్‌కి ఎంపికైన సిద్ధార్థ విద్యార్థిని

## అభినందించిన సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి



**చెన్నారావుపేట, డిసెంబర్ 1 (జనం సాక్షి):** మండల కేంద్రంలోని సిద్ధార్థ గురుకుల హై స్కూల్ లో 9వ తరగతి చదువుతున్న పల్లకొండ శ్లోక అనే విద్యార్థిని రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ కు ఎంపికైనట్లు సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి సోమవారం తెలిపారు. ఇటీవల వరంగల్ జిల్లా కేంద్రంలోని తాళ్ల పద్మావతి ఇంటర్నేషనల్ పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ లో శ్లోక ప్రదర్శించిన ధాన్యం బస్తాలను తక్కువ సమయంలో యంత్రంతో నింపే పద్ధతి అనే అంశం కు జిల్లాస్థాయిలో ప్రథమ బహుమతి సాధించి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జరిగిందన్నారు. ఈ నెలలో రంగారెడ్డి జిల్లాలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. అలాగే పాఠశాలకు చెందిన యాసం అనన్య ద్వితీయ బహుమతి, బోడ వేణు తృతీయ బహుమతి సాధించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో విద్యార్థులతో పాటు గైడ్ టీచర్ దామర గణేష్ ను ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అండెం కరుణాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని విస్మరిస్తున్న కాంగ్రెస్ సర్కార్

## పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

## రాయపర్తి గ్రామం నుండి పలువురు బిఆర్ఎస్ లో చేరిక



**నడికూడ, డిసెంబర్ 1 (జనం సాక్షి):** మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలో అమలైన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల వల్లే ప్రజలు నేడు మంచి రోజులు చూస్తున్నారని, ఇలాంటి పాలన మరల రావాలంటే బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.సోమవారం నడికూడ మండలంలోని రాయపర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు,మాజీ సర్పంచ్ అకినపెల్లి లింగయ్య,నాయకులు కోడెపాక బాబులు, చెన్న గణేష్‌తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి చల్లా ధర్మారెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ధర్మారెడ్డి మాట్లాడుతూ అమలు చేయలేని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను పూర్తిగా విస్మరిస్తోందని, దోపిడీ, స్కాంలకే రేవంత్ రెడ్డి సర్కార్ ప్రాధాన్యతనిస్తున్నదని ఆరోపించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ మద్దతుతో పోటీచేస్తున్న అభ్యర్థులందరిని భారీ మెజారిటీలతో గెలిపించి కేసీఆర్‌కు, తెలంగాణ భవిష్యత్‌కు బలమైన మద్దతు ఇవ్వాలని కోరారు.కాంగ్రెస్ మాయ మాటలకు మరోసారి మోసపోవద్దని ఆయన గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు, పార్టీకార్యకర్తలు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్ ఫేర్‌లో రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థి రాజేందర్

## గైడ్ టీచర్లను సన్మానించిన హ్యూమన్ రైట్స్ జిల్లా కమిటీ

**చెన్నారావుపేట, డిసెంబర్ 1(జనం సాక్షి):** ఈనెల 28, 29, 30వ తేదీలలో జిల్లా కేంద్రంలోని తాళ్ల పద్మావతి ఇంటర్నేషనల్ స్కూల్ లో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ ఫేర్ లో జల్లి జిల్లా పరిషత్ పాఠశాల నుండి పవర్ జనరేటర్ యూజింగ్ మ్యాగ్నెటిక్ రిపాల్సన్ ఫోర్స్ అనే ప్రాజెక్టు గ్రీన్ ఎనర్జీ సబ్ తీమ్ నందు బోడ రాజేందర్ అనే 10వ తరగతి విద్యార్థి రాష్ట్రస్థాయి ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా హ్యూమన్ రైట్స్ జిల్లా కమిటీ జిల్లా కార్యదర్శి సంగెం రమేష్, చెన్నారావుపేట మండల ప్రెసిడెంట్ నరేష్, సెక్రటరీ తిలక్ లు ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు జగన్మోహన్ అధ్యక్షతన పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థి రాజేందర్, గైడ్ టీచర్స్ లక్ష్మయ్య, వెంకటేశ్వరరావులను శాలువాలు కప్పి సోమవారం ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఎయిడ్స్ వ్యాధి పై అవగాహన పెంపొందించుకోవాలి

## ఇంచార్జీ ప్రిన్సిపాల్ బండి శ్రీనివాస్




**తొర్రూరు/ నెల్లికుదురు ,డిసెంబర్ 1 ( జనం సాక్షి ):** ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ప్రతి ఒక్కరూ ఎయిడ్స్ వ్యాధి పై అవగాహన పెంపొందించుకోవాలని ఇంచార్జీ ప్రిన్సిపాల్ బండి శ్రీనివాస్ అన్నారు. సోమవారం నాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల నెల్లికుదురు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మర్సకట్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఇంచార్జీ ప్రిన్సిపాల్ బండి శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మర్సకట్ల అనిల్ కుమార్ లు మాట్లాడుతూ రక్త మార్పిడి, రక్షణ లేని శారీరక సంబంధాలు, ఇంజెక్షన్ సూదుల పునర్వినియోగం వంటి మార్గాల ద్వారా ఎయిడ్స్ వ్యాధి కలుగుతుందని అన్నారు. చేతులు కలపడం, ఒకే పాత్రలో భోజనం చేయడం, దగ్గరగా కూర్చోవడం వంటి వాటితో హెచ్ఐవి సంక్రమణ జరగదని విద్యార్థులకు అవగాహన కల్పించారు. సురక్షిత జీవనశైలి, శుభ్రమైన వైద్య పరికరాల వినియోగం, రక్తదానం సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చూపించవదని సూచించారు. ఎయిడ్స్ బాధితులపై వివక్ష నివారణకు విద్యార్థులు ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. ఎయిడ్స్ రోగుల పట్ల వివక్ష చూపడం పెద్ద నేరమని, అవగాహన పెంచడం, బాధితులకు మద్దతుగా నిలవడం మన సామాజిక బాధ్యతని పేర్కొన్నారు. యువతలో చైతన్యం పెరిగితే ఎయిడ్స్ రహిత సమాజం నిర్మించవచ్చని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు కూనా సతీష్, దేశెట్టి యాకన్న అధ్యాపకేతర బృందం ప్రదీప్, గౌరీశంకర్, లక్ష్మణ్ మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అఖిల్, నితిన్, నవ్య, మౌనిక, మున్నా, శ్రావణి, సౌమ్య, వైష్ణవి, కల్పన, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ కిష్టయ్యముదిరాజ్ ఆశయాలను కొనసాగిద్దాం

## ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు నీల గట్టయ్య



**స్టేషన్ ఘన్ పూర్, డిసెంబర్ 01 ( జనం సాక్షి ) :** తెలంగాణ మలిదశ ఉద్యమంలో తొలి అమరుడైన పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ ఆశయాలను కొనసాగిద్దా మని ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు నీల గట్టయ్య ముదిరాజ్ అన్నారు.తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర యువజన విభాగంకార్యదర్శి గోరంట్ల యాదగిరి ముదిరాజ్ ఆధ్వర్యంలో పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ 16వ సంస్మరణ దిన కార్యక్రమ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ జనగాం జిల్లా అధ్యక్షుడు నీల గట్టయ్య ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరు అయ్యా రు.ఈసందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో తొలి అమరుడైన వ్యక్తి పోలీస్ కిష్టయ్య అని అన్నారు.పోలీస్ కిష్టయ్య 16వ వర్ధంతిని పురస్క రించుకొని, ముదిరాజ్ యూత్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వ ర్యంలో కార్యక్రమం నిర్వహించడం అభినందనీయం అని అన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో తన తుపాకితో కాల్చుకొని మొట్టమొదటిగా అమరుడైన వ్యక్తి పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ అని, ఆయన మరణ స్ఫూర్తితో తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిందని గుర్తు చేశారు. తెలంగాణ శాసన మండలి డిప్యూటీ చైర్మన్,ఎమ్మెల్సీ ముదిరాజ్ మహాసభరాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజ్ ఆదేశానుసారం గ్రామ గ్రామాన మండలాల్లో నియోజక వర్గ స్థాయిలో,జిల్లా స్థాయిలో పోలీస్ కిష్టయ్యముదిరాజ్ వర్ధంతి ఘనంగా నిర్వహించిన ప్రతి గ్రామ,మండల,నియోజకవర్గ ప్రతిని ధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పోలీస్ కిష్ట య్య జయంతి, వర్ధంతి వేడుకలు ప్రభుత్వం అధికారి కంగా నిర్వహించాలని,అంతేకాకుండా ఆయన కాంస్య విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలని,శివుని పల్లి ముదిరాజ్ కుల బంధువుల కోరిక మేరకు శివుని పల్లి కుంట కట్టవద్ద కూడా పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ గారి విగ్రహ ఏర్పాటుచేయాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఘనపూర్ స్టేషన్ మండల కార్య దర్శి మునిగల రాజు ముదిరాజ్, శివునిపల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ప్రధానకార్యదర్శి చెన్నూ రి వెంకటేశ్వర్లు ముదిరాజ్, కుల సంఘ నాయకులు చిక్కుడు రమేష్,పిట్టల శంకర్,పెద్దమ్మతల్లి దేవాలయ గుడి ప్రధాన కార్యదర్శి కొండ వేణు,ముదిరాజ్ యూత్ వెల్ఫేర్ సొసైటీ నాయకులు శాగ సురేష్ ముదిరాజ్, పిట్టల అనిల్ ముదిరాజ్, రేగుల శ్రీకాంత్ ముదిరాజ్, దారం నాగరాజు ముదిరాజ్, చిక్కుడు అజయ్ ముది రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సివిల్ సర్జన్‌గా డా. పి.ప్రదీప్ రెడ్డి పదోన్నతి



**భీమదేవరపల్లి డిసెంబర్ 01 (జనం సాక్షి):** భద్రాచలం మండలంలోని లక్ష్మీపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సివిల్ అసిస్టెంట్ సర్జన్‌గా 16 సంవత్సరాల క్రితం ప్రారంభమైన డా.పి. ప్రదీప్ రెడ్డి సేవా యాత్రలో మరో ముఖ్యమైన అధ్యాయం ప్రారంభమైంది.వివిధ ప్రాంతాల్లో వైద్యసేవలను ప్రజలకు చేరువ చేస్తూ నిబద్ధతతో పనిచేసిన ఆయన,ఇటీవల ముల్కనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్‌గా బాధ్యతలు నిర్వహించారు. ముల్కనూరు నుంచి ఆయనకు డిప్యూటీ సివిల్ సర్జన్,డిప్యూటీ డీఎంహెచ్వో హనుమకొండగా పదోన్నతి లభించింది.ఈ సందర్భంగా డాక్టర్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ
నా ఉద్యోగ ప్రయాణం లో నాకు అండగా నిలిచిన ఖమ్మం ,హనుమ కొండ జిల్లాల వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు వివిధ విభాగాల సిబ్బంది జిల్లా క్షయ నియంత్రణ కేంద్రం హనుమకొండ బృందం ముల్కనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది. హెూమియో ఆసుపత్రి సిబ్బంది 108 సేవా బృందం భీమదేవరపల్లి మండలంలోని అన్ని శాఖల అధికారులు సిబ్బంది పాత్రికేయ మిత్రులు, ప్రజాప్రతినిధులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.
విధి నిర్వహణలో ఎవరైనా మనస్తాపానికి గురై ఉంటే వ్యక్తిగతంగా తీసుకోకుండా క్షమించాలని కోరుతున్నాను
కొత్త బాధ్యతలను మరింత నిబద్ధతతో కొనసాగిస్తూ ప్రజారోగ్య రంగంలో సేవలను విస్తరించేందుకు తాను కట్టుబడి ఉన్నట్లు డా. ప్రదీప్ రెడ్డి తెలిపారు.

# రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని నిరసన

**వరంగల్ కార్పొరేషన్ వద్ద ఆందోళన**

**కార్పొరేటర్ సహా పాల్గొన్న కాలనీవాసులు**



**వరంగల్ ఈస్ట్, డిసెంబరు 01 (జనం సాక్షి)** రోడ్డు నిర్మాణం కోసం పనులు ప్రారంభించి వాటిని ఆపడంతో తాము ఇబ్బందులకు గురవుతున్నామని కాలనీవాసులు, స్థానిక కార్పొరేటర్ నిరసనకు దిగిన సంఘటన వరంగల్ నగరంలోని మున్సిపల్ కార్పొరేషన్ లో చోటు చేసుకుంది. సోమవారం మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశం ఉంది. ఈ సందర్భంగా నే తమ సమస్యను పరిష్కరించు కోవాలని వరంగల్ నగరంలోని 27 డివిజన్ అవ్వనికుంటకు చెందిన ఆరు రోడ్ల కాలనీవాసులతో పాటు స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్ కార్పొరేషన్ వద్ద నిరసనకు దిగారు. పూర్తిగా అధ్వానంగా మారిన తమ కాలనీ రోడ్లను తిరిగి నిర్మించేందుకు నిధులు మంజూరై పనులు ప్రారంభించిన తర్వాత సుమారు 20 రోజుల క్రితం కమిషనర్ వచ్చి పనులు ఆపాలని చెప్పడంతో అర్ధాంతరంగా ఆగిపోయాయి. దీంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని కాలనీవాసులు తెలిపారు. మిషన్ భగీరథ నీటి పైపుల కోసం రోడ్డును తవ్వినప్పుడు రోడ్డు అంత గుంతలుగా మారిందని నడవలేని పరిస్థితి అలాంటి రోడ్డుపై సిసి రోడ్లు వేసి తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం కమిషనర్ను కలిసి విన్నవించారు.

దీంతో కమిషనర్ స్పందించి సంబంధిత అధికారులను ఆయా ప్రాంతాలకు పంపించి సమస్య పరిష్కరించేలా కృషి చేస్తానని తెలిపినట్టు కార్పొరేటర్ చెంతకులని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు రవీందర్, బాలకృష్ణ, రాజ్ కుమార్ తో పాటు మహిళలు పాల్గొన్నారు.

## టియుడబ్ల్యూజే ఆధ్వర్యంలో జరిగే మహాధర్నాన్ని విజయవంతం చేయాలి



**పెద్దవంగర డిసెంబర్ 01(జనం సాక్షి)**జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 3న జరగనున్న మహా ధర్నాను విజయవంతం చేయాలని టియుడబ్ల్యూజే ఐజేయు, కౌన్సిల్ సభ్యుడు దూలం శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్థానిక మండలంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో మాట్లాడుతూ...అక్రిడేషన్ పాలసీని వెంటనే ప్రకటించి కొత్త కార్డులను జారీ చేయాలని, జర్నలిస్టులకు కీలకమైన ఆరోగ్య భీమా పథకాన్ని తిరిగి పునరుద్ధరించాలని కోరారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, వృత్తి కమిటీలను తక్షణం ఏర్పాటు చేసి మీడియా హక్కులను రక్షించాల్సిన అవసరాన్ని ఆయన గుర్తు చేశారు. అలాగే సంక్షోభంలో ఉన్న చిన్న, మధ్య తరగతి పత్రికలను ప్రభుత్వం ఆదుకోవాలని, లేదంటే అవి నిలదొక్కుకోవడం కష్టమవుతుందని చెప్పారు. ఈ సందర్భంగా డిసెంబర్ 3న మాసబ్ ట్యాంక్ దగ్గర జరిగే మహా ధర్నాలో జర్నలిస్టులంతా పెద్దఎత్తున పాల్గొని తమ డిమాండ్లను గట్టిగా వినిపించి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఐజేయు కోశాధికారి బిజ్జాల వెంకటరమణ,జిల్లా ఈసీ సభ్యులు గిరుకత్తుల శ్రీనివాస్ గౌడ్,మడిపెద్ది కార్తీక్,తులసి వేణు,కందుల బుచ్చయ్య, సుంకరి ఓంకార్,జాటోత్ బాలాజి,కొండ్రతి శ్రీకాంత్ ఎదునూరి మహేష్, జలగం శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ సారయ్యకు పోలీసులకు మధ్య వాగ్వాదం

**వరంగల్ ఈస్ట్, డిసెంబర్ 01 (జనం సాక్షి)**ఎమ్మెల్సీ బసవరాజు సారయ్యకు పోలీసులకు మధ్య సోమవారం వాగ్వాదం జరిగింది. వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ సర్వసభ్య సమావేశం జరుగుతున్న సమయంలో సమావేశంలో పాల్గొనేందుకు వచ్చిన ఎమ్మెల్సీ బసవరాజు సారయ్యను పోలీసులు గేటు వద్ద అడ్డుకునే ప్రయత్నం చేయడంతో సారయ్య తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు ఇక్కడ ఎంత బందోబస్తు అవసరమా, ఇక్కడ ఎవరైనా నక్సలైట్లు ఉన్నప్పుడు కూడా ఇంత బందోబస్తు లేదు. ఎందుకంత అత్యుత్సాహం చేస్తున్నా రంటూ ప్రశ్నించారు. దీంతో అక్కడే ఉన్నటువంటి ఇన్స్పెక్టర్ కరుణాకర్ఎలాంటి సమస్యలు రాకుండా ఉండేందుకే బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.





## కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లో చేరిక

**చెన్నారావుపేట, డిసెంబర్ 1 (జనం సాక్షి):** కాంగ్రెస్ నుండి అమీనాబాద్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ గ్రామ ఉపాధ్యక్షులు సౌరపు రమేష్ బిఆర్ఎస్ పార్టీలో చేరాడు. సోమవారం మాజీ జడ్పిటిసి బానోతుపత్తి నాయక్, అమీనాబాద్ సొసైటీ చైర్మన్ మురహరి రవి, బిఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అమ్మ రాజేష్ లు గులాబీ కండువా కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కడారి సాయిలు, పల్లకొండ తిరుపతి, గ్రామ పార్టీ అధ్యక్షులు నార్లపురం ఐలయ్య, మంగళగిరి సదయ్య, మురహరి వంశీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు కిష్టయ్య నివాళులు అర్పించిన ఘనపూర్ ముదిరాజులు



**స్టేషన్ ఘన్‌పూర్, డిసెంబర్ 01 ( జనం సాక్షి ) :** హైదరాబాద్ లోని అమరవీల స్తూపం వద్ద సోమ వారం రోజున స్టేషన్ ఘనపూర్ ముదిరాజులు తెలం గాణ మలిదశ ఉద్యమకారుడు పోలీసు కిష్టయ్యకు నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూతెలంగాణ మలి ఉద్యమంలో విద్యార్థులు బలిదానం చేస్తుంటే చూస్తూ తట్టుకోలేక పోలీసు దెబ్బలకు తెలం గాణ ఉద్యమకారులను కొడుతుంటే చూస్తూ తట్టుకో లేక తెలంగాణ ఉద్యమం ఉధృత సమయంలో తెలం గాణ కోసం తన సర్వీస్ రివాల్వర్ తో ఆత్మ బలిదానం చేసి ఎందరో తెలంగాణ ఉద్యమ కారులకు త్యాగాల బాట వేశాడన్నారు. పోలీసు శాఖలో ఎన్నో అవార్డులు, రివార్డులు తీసుకొని 19 సంవత్స రాల సర్వీసు ఉన్నా కూడా లెక్క చేయకుండా విద్యార్థుల బలిదానాలు చూస్తూ స్పందించిన ముదిరాజు ముద్దుబిడ్డ అయినా అమరుడు పోలీసు కిష్టయ్య ఘనంగా నివాళులర్పిం చడం జరిగింది అన్నారు. శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్ నాయకత్వంలో స్టేషన్ ఘనాపూర్ కుచెందిన మాజీ ఉమ్మడి జిల్లా యువజన అధ్యక్షుడు పెసరు సారయ్య, మాజీ ఎంపీటీసీ గోనెల ఉపేందర్, పొన్నం రాజయ్య, శీను తదితరులు పాల్గొ ని నివాళులు అర్పించారు.

## విజయ ఉన్నత పాఠశాలలో గీతా జయంతి వేడుకలు




**నిర్మల్ బ్యూరో, డిసెంబర్01(,జనంసాక్షి)** పట్టణంలోని విజయ ఉన్నత పాఠశాలలో గీతా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు భగవద్గీతలోని 100 శ్లోకాలను సామూహికంగా పారాయణ ం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల జనరల్ సెక్రటరీ , నిర్మల్ డిస్ట్రిక్ట్ ఒలింపిక్ చైర్మన్ అయ్యన్నగారి భూమయ్య మాట్లాడుతూ భగవద్గీత మనకు జీవన విధానాన్ని, కర్తవ్యపరత, ధైర్యం, నిజాయితీ వంటి విలువలను నేర్పుతుందని తెలియజేశారు. గీతలోని ప్రధాన సందేశం "కర్మ చేయడానికి నీకు హక్కు ఉంది, కాని ఫలితంపై ఆశ పెట్టుకోకు" జీవన విజయానికి మార్గదర్శకమని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ట్రెజరర్ ఆడెపు సుధాకర్, కరస్పాండెంట్ మంచిరాల నాగభూషణం, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ సీరం విజయలక్ష్మి, ఆమెడ కిషన్, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల హక్కులసాధనకై హైదరాబాద్లో మహా ధర్నాను జయప్రదం చేయండి



**నిర్మల్ బ్యూరో, డిసెంబర్01,( జనంసాక్షి):** జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ నిర్ల క్ష్యాన్ని వ్యతిరేకిస్తూ టియుడబ్ల్యుజె (ఐజేయు) ఈనెల 3న హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ వద్ద నిర్వహించతలపెట్టిన మహా ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం నిర్మల్ జిల్లా కేంద్రంలో పోస్టర్లు విడుదల చేశారు. ఈసందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి వెంక గారి భూమయ్య మాట్లాడుతూ, పన్నెండేళ్లుగా సమస్యలు పెండింగ్‌లో ఉండగా, ఇచ్చిన హామీలు అమలుకాకపోవడంతోఉద్యమంచేయాల్సివచ్చిందన్నారు. అక్రిడిటేషన్, హెల్త్ కార్డులు, ఇళ్ల స్థలాల కేటాయింపు.వంటి ముఖ్యమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని కోరారు. ఈ మహాధర్నా కు జిల్లాలోని జర్నలిస్టులందరూ భారీ సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో నాయకులు యోగేష్ కుమార్, జల్దా మనోజ్, భాను,డి ఎస్ మధు,జహీర్ సట్ల హన్మండ్లు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలి

### పుల్ల మల్లయ్య



**చిట్యాల, డిసెంబర్ 01( జనం సాక్షి):** మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు జన్నే యుగేందర్ అధ్యక్షతన సోమవారం రోజు సంఘ సభ్యుల సమావేశం జరిపారు. ఈ సమావేశాని ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ గారి వర్ధంతి కార్యక్రమము గురించి చర్చించారు,అట్టడుగు వర్గాల అభ్యున్నతికై కృషి చేసిన భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలను రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలనీ, చిట్యాల మండల కేంద్రంలో కూడా ఘనంగా నిర్వహించాలన్నారు . గ్రామాలలో అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాలు నిర్వహిస్తూ అంబేద్కర్ భావజారాన్ని ప్రజలకు తెలియ పరచాలని , తెలిపారు. మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే వర్ధంతి కార్యక్రమంలో అందరూ హాజరు కావాలని అన్నారు. ఆ మహానీయుడు కన్న కలలను నిజం చేయాలన్నారు భారత రాజ్యాంగ రచయిత ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందరివాడని , అందుకు కుల మతాలకు వివిధ రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రజలు అంబేద్కర్ వాదులు మేధావులు ఉద్యోగులు శ్రేయోభిలాషులు ప్రతి ఒక్కరూ ఈనెల 6న అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల ప్రచార కార్యదర్శి శ్రీలపాక ప్రణీత్ గడ్డం సదానందం కట్కూరి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు

## తేజావత్ ప్రణీత్ రాష్ట్ర స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు ఎంపిక




**వరంగల్ ఈస్ట్, డిసెంబరు 01 (జనం సాక్షి)**స్థానిక ఏవివి ఉన్నత పాఠశాల 9 వ తరగతి విద్యార్థి తేజావత్ ప్రణీత్ రాష్ట్ర స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు ఎంపిక ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్య శాశ్వత సభ్యులు చందా శ్రీకాంత్, డిగ్రీ మరియు పి.జి. కళాశాల ప్రిన్సిపాల్ డా. ఇ. సత్యనారాయణ, ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ డా. భుజేందర్ రెడ్డి, విద్యా సలహా దారులు వాసుదేవులు, జూనియర్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డా. బరుపాటి గోపి, ఎన్.ఎస్.ఎస్. కో ఆర్డినేటర్ కొడిమ్యాల శ్రీనివాస రావు, ఉపాధ్యాయ బృందం సంధ్యారాణి, నవీన్, భాగ్యలక్ష్మి, వీరేశలింగం, భాస్కర్, మహేందర్ నాథ్, నర్సింహా రెడ్డి, శైలజ, అనూష, పిఇటి రాజశేఖర్, శ్రీకాంత్, రాజేశ్వరి తదితరులు అభినందించారు.

# తప్పుడు కుల ధృవీకరణ పత్రాలు వెంటనే రద్దు చేయాలి

### బీసీ జేఏసీ ఆధ్వర్యంలో కాళేశ్వరంలో ఆందోళన



**కాళేశ్వరం , డిసెంబర్ 02 , ( జనం సాక్షి)** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం గ్రామంలో రెడ్డి కులస్తులకు ఉన్న గాండ్ల బిసి కుల ధ్రువీకరణ సర్టిఫికెట్లను రద్దు చేయాలని జాతీయ బీసీ సంఘం భూపాలపల్లి జిల్లా ఇంచార్జ్ విజయగిరి సమ్మయ్య, సముద్రాల తిరుపతి,జిల్లా గాండ్ల సంఘం నాయకులు వెన్నంపల్లి మహేష్, కాళేశ్వరం గ్రామ బీసీ జేఏసీ అధ్యక్షులు అడపా సమ్మయ్య బిసి జేఏసీ సోషల్ మీడియా ఇంచార్జి నాగుల సంతోష్ డిమాండ్ చేశారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వుడు స్థానాల్లో అసలైన బీసీ లకే టికెట్లు ఇచ్చి రాజకీయ పార్టీలు తమ చిత్తశుద్ధి చాటుకోవాలని పిలుపు నిచ్చారు.కాటారం సబ్ డివిజన్ లో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన కొందరు రెడ్డి గాండ్ల కులస్తులు గాండ్ల కులం పేరుమీద తప్పుడు బీసీ కుల ధృవీకరణ పత్రాలు పొంది,పంచాయతీ ఎన్నికల్లో లబ్ధి పొందే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.తప్పుడు కుల ధృవీకరణ పత్రాలు పొందినట్లు తహశీల్దార్ నివేదిక ను జిల్లా కలెక్టర్ కు పంపించినా కూడా అట్టి సర్టిఫికెట్లు రద్దు చేయడంలో అధికారుల ఆలస్యం ఏంటో అర్థం కావడం లేదని,రాజకీయ నాయకుల ఒత్తిడితో రద్దు చేయట్లేరా అని అధికారులను ప్రశ్నించారు. ఇదేనా మీ ప్రభుత్వం తీరు బీసీ లకు ఇచ్చే రిజర్వేషన్ అని తెలంగాణ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యే , రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఈ విషయంపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. తప్పుడు కుల ధ్రువీకరణ పత్రాలు పొందిన వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధును డిమాండ్ చేశారు. అన్యాయం చేసిన ఏ పార్టీకి కూడా పుట్ట గతులు లేకుండా పోయాయని, మీకు ఇదే గతి పట్టకుండా ఉండాలంటే బీసీలకు న్యాయం చేయాలని కోరారు. ఈ విషయంపై రాష్ట్ర బీసీ సంఘాల నాయకులను మంత్రి పొన్నం ప్రభాకర్ ని , అలాగే సీనియర్ నాయకులు వి హెచ్ హనుమంతరావు ను, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య, వీరితోపాటు విశారదన్ మహరాజ్ దళిత సంఘాల నాయకులైన మందకృష్ణ మాదిగ , మిగతా వివిధ కుల సంఘాల నాయకులను కలిసి ఈ సమస్యపై పోరాటం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమం లో గౌరవ అధ్యక్షులు ఎస్ కె జానీ, గౌరవ సలహాదారు మెంగాని అశోక్,ఉప ప్రధాన కార్యదర్శి దూది శ్రీనివాస్,ఉప అధ్యక్షులు మాచర్ల కిరణ్ కుమార్, గోర దేవయ్య, కంకణాల బాపు, కోశాధికారి బొల్లం సురేష్, కార్యవర్గ సభ్యులు సల్పల శంకరయ్య, మొగిలి, ,శనిగరం శంకరయ్య,జక్కం మొగిలి,పసునూటి శ్రీనివాస్,గోర శ్రీకాంత్, బొల్లం కిషన్,తదితరులు పాల్గొన్నారు.

## అవగాహనతో హెచ్ఐవి ఎయిడ్స్‌ను నియంత్రించవచ్చు

### రెడ్ రిబ్బన్ క్లబ్ మాస్టర్ ట్రైనర కోడిమాల శ్రీనివాసరావు



**వరంగల్ ఈస్ట్ డిసెంబర్ 01 (జనం సాక్షి)**ప్రపంచ ఎయిడ్స్ దినాన్ని పురుషులను పురస్కరించుకొని వరంగల్ డిస్ట్రిక్ట్ మెడికల్ అండ్ హెల్త్ మరియు ఎన్ఎస్ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో కొడిమాల శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో ఏవివి కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు 87 ఫీట్ల భారీ రెడ్ రిబ్బన్ తో వినూత్న రీతిలో అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజలను ఆకర్షించి ర్యాలీని విజయవంతం చేసినందుకు మరియు గత 20 సంవత్సరాల నుండి హెచ్ఐవి ఎయిడ్స్ పై ఎన్నో అవగాహన కార్యక్రమాలు నిర్వహించినందుకు జిల్లా కలెక్టర్ శ్రీమతి డాక్టర్ సత్య శారద ఐఏఎస్ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు మరియు ఇతర జిల్లా అధికారులు కోడిమాల శ్రీనివాసరావును అభినందించారు. అలాగే హెచ్ఐవి ఎయిడ్స్ పై జిల్లా స్థాయిలో జరిగిన వివిధ పోటీల్లో గెలుపొందిన దేవి శ్రీ ప్రసాద్, సాయి హర్షిత్ ,సాకేత్, సాత్విక్ తదితరులను జిల్లా అధికారులు ప్రశంసా పత్రంతో అభినందించారు. కార్యక్రమంలో సీనియర్ వాలంటీర్లు శివరాజ్, సిద్దు, పూర్ణ చారి ,విష్ణువర్ధన్, గణేష్, రాజనందిని, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## విజయ డెయిరీని సందర్శించిన కలెక్టర్ స్నేహ శబరీష్



**హనుమకొండ ప్రతినిధి డిసెంబర్ 1 (జనం సాక్షి) :** హనుమకొండ జిల్లాధర్మసాగర్ లోని విజయ డెయిరీ పాల శీతలీకరణ కేంద్రం బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్- ను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సోమవారం సందర్శించారు.డెయిరీ యూనిట్ లో ఎంత కెపాసిటీ తో పాల శీతలీకరణ చేస్తున్నారని, నాణ్యత పరీక్షలు, ఏయే గ్రామాల నుండి పాల సేకరణ చేస్తున్నారని, ఈ యూనిట్ పరిధిలో ఎన్ని బీఎంసీయూలు ఉన్నాయనే వివరాలను కలెక్టర్ అడగగా..విజయ డెయిరీ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ శ్రవణ్ కుమార్ ఈ యూనిట్ 2008 లో 3000 లీటర్ల కూలింగ్ కెపాసిటీ తో స్థాపించారని, ప్రస్తుతం ధర్మసాగర్, వేలేరు మండలాల లోని 20 గ్రామాల నుంచి రోజు 1700 లీ..పాల సేకరణ జరుగుతుందని, వివిధ గ్రామాల నుంచి ఇక్కడికి చేరుకున్న పాలను శీతలీకరణ చేసి న తరువాత ప్రతిరోజు పాలను హనుమకొండ అలంకార్ జంక్షన్ లోని సమీపంలో ఉన్న విజయ డెయిరీ ప్లాంట్ కి తరలించి ప్రాసెసింగ్ చేసి, ప్యాకెట్ ల రూపంలో వినియోగదారులకు అందించడం జరుగుతుందని కలెక్టర్ కు వివరించారు. పాడి రైతులకు చెల్లిస్తున్న పాల బిల్లుల విధానం, చెల్లింపుల ప్రక్రియపై సమగ్ర సమాచారాన్ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. యూనిట్ కు సంబంధించిన పలు రికార్డులను కలెక్టర్ పరిశీలించారు.

## ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా జిల్లా ఉత్తమ వైద్యాధికారిగా డా. ప్రదీప్ రెడ్డి

**భీమదేవరపల్లి డిసెంబర్ 01(జనం సాక్షి)** ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకుని ఎయిడ్స్ టీబీ బాధితులకు విశిష్ట సేవలు అభినందించారు. ముల్కనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డా.పి. ప్రదీప్ రెడ్డిను జిల్లా ఉత్తమ వైద్యాధికారిగా ఎంపిక చేశారు. దీర్ఘకాలంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు సమర్ధమైన వైద్యసేవలు అందిస్తూ సమాజ ఆరోగ్యాభివృద్ధికి విశేషంగా కృషి చేసినందుకు ఈ గుర్తింపు లభించింది.అలాగే అదే కేంద్రానికి చెందిన ఆశా కార్యకర్త రజనీ జిల్లా ఉత్తమ ఆశాగా ఎంపిక కావడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గ్రామ స్థాయిలో ఎయిడ్స్ టీబీ రోగుల పట్ల అవగాహన సేవల చేరువ నిరంతర పరిశీలనలో ఆమె చూపిన నిబద్ధత ప్రశంసనీయమని ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు.జిల్లాలో ఆరోగ్య సేవల పురోగతికి ఒకే గ్రామానికి చెందిన వైద్యాధికారి, ఆశా ఇద్దరూ ఉత్తములుగా నిలవడం గర్వకారణంగా స్థానికులు అభిప్రాయపడ్డారు.



## ఎయిడ్స్‌కు నివారణ ఒక్కటే మార్గం

### జీవశాస్త్ర బోధకురాలు సునీత



**గూడూరు,నవంబర్01(జనంసాక్షి):**ఎయిడ్స్ కు నివారణ ఒక్కటే మార్గమని జీవశాస్త్ర బోధకురాలు సునీత అన్నారు.ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా సోమవారం గూడూరు మండల కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్ బాలుర పాఠశాలలో విద్యార్థులకు అవగాహనా కల్పించారు. ఈసందర్భంగా సునీత మాట్లాడుతూ 8,9,10 తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఎయిడ్స్ వ్యాధి అవగాహన,ప్రత్యేకమైన తరగతి ఏర్పాటు చేసి,ఎయిడ్స్ వ్యాధి ని కలిగించే కారకాలు,వ్యాపించే మార్గాలు,నివారణ పద్ధతులు, వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండేందుకు తీసుకోవలసిన విధి విధానాలు,ప్రస్తుత సమాజంలో వ్యాధిగ్రస్తుల జీవన స్థితిగతులు,కౌమార దశలో బాలబాలికలు విలువలతో కూడుకున్న జీవనాన్ని అవలంబించుటకు కావలసిన కౌశలాలు ,మొదలగు వివరాణాత్మకమైన విషయాలను విద్యార్థులకు తెలియచేశారు.ఈ వ్యాధికి చికిత్స లేదని, నివారణ ఒక్కటే మార్గమని,సమాజంలో గల చెడుపట్ల ఆకర్షితులు కావద్దని ,జాగరతులను కలిగి జీవించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ,బి.సులోచన.తదితరులు పాల్గొన్నారు

## ఆలయ పరిసరాలు శుభ్రం



**ఖానాపూర్ డిసెంబర్ 01 (జనం సాక్షి)**శ్రీ వీరాంజనేయ శివ సాయి సమాజ్ దేవస్థానం ఆవరణలో ఆలయ కమిటీ అధ్యక్షుడు కొక్కుల ప్రదీప్ శుభ్రం చేయించారు. సోమవారం ఆలయ పరిసరాల్లో కూరుకుపోయిన చెత్తను ప్రత్యేక వాహనంతో తొలగించారు. రానున్న వార్షికోత్సవాన్ని దృష్టిలో ఉంచుకొని ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం, విద్యా నగర్ యూత్అధ్యక్షుడులతోపాటు కౌట మహేష్,రాకేష్ లు ఉన్నారు.



## ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం అవగాహనే అసలైన నివారణ: డాక్టర్ రూబీనా

**భీమదేవరపల్లి డిసెంబర్ 01 (జనం సాక్షి):**ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా మండలంలోని వంగర గ్రామంలో సోమవారం ఎయిడ్స్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. వంగర పిహెచ్సీ ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో డాక్టర్ రూబీనా, హెల్త్ సిబ్బంది ఆశా కార్యకర్తలు ఏఎన్ఎంలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.గ్రామ వీధుల్లో ర్యాలీ నిర్వహిస్తూ ప్రజలకు హెచ్ఐవి ఎయిడ్స్ గురించి అవగాహన కల్పించారు.హెచ్ఐవి సంక్రమణ మార్గాలు నివారణ చర్యలు ముందస్తు పరీక్షల అవసరం పై ఆరోగ్య సమస్యలపై డాక్టర్ రూబీనా ప్రజలకు వివరించారు.హెచ్ఐవి ఎయిడ్స్ బాధితులను వివక్షతో కాకుండా అండగా నిలవాలని సమాజంలో ఉన్న అపోహలను పోగొట్టాల్సిన అవసరం ఉందని చెప్పారు.వంగర పిహెచ్సీలో హెచ్ఐవి పరీక్షలు త్వరితగతిన సులభంగా అందుబా టులో ఉన్నాయని వైద్యులు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రూబీనా, సూపర్వైజర్ మోహన్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా గీతా జయంతి

**ఖానాపూర్ డిసెంబర్ 01 (జనం సాక్షి)**ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని గీతా జయంతి ఉత్సవాన్ని గోదా శ్రీకృష్ణ మందిరంలో వైభవంగా నిర్వహించారు. సోమవారం గీతా జయంతి సందర్భంగా సామూహిక శ్రీ విష్ణు సహస్ర నామ పారాయణం నిర్వహించి భవద్గీత పఠనం పాటించారు. శ్రీకృష్ణ అష్టోత్తరనామ పూజ తులసి దళాలతో నిర్వహించారు. అర్చకులు వర్ధిపర్తి వెంకటరమణాచార్య ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా భవద్గీత విశిష్టతపై వివరించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా వికాస తరంగిణి అధ్యక్షుడు డాక్టర్ విజయ్ కుమార్, గోదా గోష్టి సభ్యులు అరుణ, మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# నామినేషన్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి



## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**నామినేషన్ ప్రక్రియ పారదర్శకంగా, వేగంగా, ఎటువంటి అవాంతరాలు లేకుండా నిర్వహించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. సోమవారం ఆయన భూపాలపల్లి మండల పరిధిలోని కమలాపూర్, ఆముదాలపల్లి, రాంపూర్, గొల్లబుద్ధారం, లంబాడి తండా 'బి', దూదేకులపల్లిలలో నామినేషన్ కేంద్రాలను ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా నామినేషన్ స్వీకరణ, రికార్డు నమోదు, సాంకేతిక సౌకర్యాలు, అభ్యర్థుల సౌకర్యాల ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా రిజిస్టర్ లో నామినేషన్ నమోదులు తేది, సమయం, క్రమ సంఖ్యను పరిశీలించారు. రెండో విడతకు మంగళవారం నామినేషన్ దాఖలు కోసం చివరి రోజుకావడంతో అధిక సంఖ్యలో అభ్యర్థులు వచ్చే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని రిటర్నింగ్ అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

అభ్యర్థుల వివరాలను తక్షణమే టి పోల్ లో అప్లోడ్ చేయాలని, అప్లోడ్ ప్రక్రియలో ఎటువంటి అంతరాయం లేకుండా అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో ప్రతీ దశను బాధ్యతతో, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిడిఓ తరుణి ప్రసాద్, రిటర్నింగ్ అధికారులు సదానందం అనిల్ కుమార్, ఎంపిఓ నాగరాజు తదితరులు పాల్గొన్నారు. అవకాశాలు కల్పిస్తే దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణిస్తారుఅవకాశాలు కల్పిస్తే దివ్యాంగులు అన్ని రంగాలలో రాణిస్తారని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి దివ్యాంగుల క్రీడా పోటీలను జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జెండా ఊపి క్రీడలను ప్రారంభించారు. అనంతరం వివిధ విభాగాలలో దివ్యాంగులు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ ఉత్సాహంగా పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూదివ్యాంగులలో ఉన్న ప్రతిభ, నైపుణ్యాలకు వేదిక కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. దివ్యాంగుల సంక్షేమం కోసం వివిధ పథకాలు అమలు చేస్తున్నామని, వాటిని సద్వినియోగం చేసుకుని ముందుకు సాగాలని సూచించారు. మహిళా, శిశు సంక్షేమశాఖ అధికారి మల్లేశ్వరి, జిల్లా క్రీడా శాఖ అధికారి రఘు తదితరులు పాల్గొన్నారు. విజన్-2047 సర్వేలో భాగస్వామ్యం కావాలిరాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమ రంగంలో అగ్రగామిగా నిలబెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వంతెలంగాణ రైజింగ్ విజన్ -2047 డాక్యుమెంట్ రూపొందిస్తోందని, ఈ సర్వేలో ఉద్యోగులందరూ పాల్గొనాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రూపొందిస్తున్న ఈ విజన్ 2047 డాక్యుమెంటరి తయారీలో ప్రతి ఒక్క పౌరుడు భాగస్వామ్యం అయ్యేలా సిటిజన్ సర్వే చేపట్టారని తెలిపారు. అక్టోబర్ 10న ప్రారంభమైన ఈ సర్వేలో రాష్ట్ర ప్రజలు, ఎన్ఆర్ఐలు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని, ప్రతీ శాఖ అధికారి, సిబ్బంది పాల్గొని తమ విలువైన సలహాలు, సూచనలు అందించాల్సిందిగా ఆయన తెలిపారు. ఈ సర్వేలో అన్ని శాఖల ఉద్యోగులు, సిబ్బంది పాల్గొనడంతో పాటు ఈ సర్వే లింక్, క్యూఆర్ కోడ్ ను తమ కార్యాలయాల్లో ప్రదర్శించడంతో పాటు విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బంది నమోదుపై నివేదికలు అందచేయాలని ఆయన ఆదేశించారు.

# ఏసిబి అధికారి ముసుగులో వసూళ్ళకు పాల్పడిన ముఠా అరెస్టు

## పరారీలో మరో ముగ్గురు నిందితులు

## వివరాలు వెల్లడించిన సిపి సంప్రీత్ సింగ్



**వరంగల్ బ్యూరో, డిసెంబర్ 01 (జనం సాక్షి)**ఏసిబి డీ ఎస్పీ అధికారి ముసుగులో ప్రభుత్వ అధికారులను బెదిరిస్తూ బలవంతపు వసూళ్ళకు పాల్పడుతున్న ఘరానా నిందితుడితో పాటు అతనికి సహకరించిన మరో నలుగురిని వరంగల్ పోలీస్ కమిషనరేట్ టాస్క్ ఫోర్స్, మిల్స్ కాలనీ పోలీసులు సంయుక్తంగా కలిసి అరెస్టు చేయగా,మరో ముగ్గురు నిందితులు పరారీలో వున్నారు. ఈ ముఠా సభ్యుల నుండి పోలీసులు ఐదు సెల్ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో ప్రధాన నిందితుడు రాచంపల్లి శ్రీనివాస్ అలియాస్ మంగళ శ్రీను అలియాస్ వాసు, వయస్సు 45 సం.లు, వేలమద్ధి గ్రామం, నల్లవ వాడ మండలం, సత్యసాయి పుట్టపర్తి జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, 2. నవీన్ , హారోహల్లీ తాలుకా, రాంనగర్ జిల్లా, కర్ణాటక రాష్ట్రం, 3. మంగళ రవీందర్, యశ్వంతపూర్, బెంగుళూర్, కర్ణాటక, 4. మురళి, బెంగుళూరు, కర్ణాటక రాష్ట్రం, 5. . ప్రసన్న, బెంగుళూరు, కర్ణాటక రాష్ట్రానికి చెందిన వారిగా గుర్తించగా, ప్రస్తుతం సూర్యప్రకాశ్, తాటిమర్రి వేణు, కొత్తకోట రమణ పరారీలో వున్నార ఇందులో భాగంగా నిందితుడు వరంగల్ జిల్లా రోడ్డు రవాణా శాఖలో మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న తుమ్మల జైపాల్ రెడ్డికి ఫోన్ చేసి ఎసిబి డీ. ఎస్పీ నంటూ బెదిరించి సుమారు 9 లక్షల 96 వేల రూపాయలను వివిధ మార్గాల్లో దోచేయడంతో బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుతో మిల్స్ కాలనీ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. పోలీసులకు అందుబాటులో వున్న టెక్నాలజీని వినియోగించుకోని ప్రధాన నిందితుడు రాచంపల్లి శ్రీనివాస్ ను మరియు అతనికి సహకరించిన మరో నలుగురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకోని విచారణ చేపట్టారు. ప్రధాన నిందితుడున శ్రీనివాసులును పోలీసులు విచారించగా, నిందితుడు సులభంగా డబ్బు సంపాది ంచాలనే ఉద్దేశ్యంతో 2002 సంవత్సరంలో మొదట ద్విచక్ర వాహనం చోరీతో దొంగతనాలకు శ్రీకారం చుట్టాడు. మరో కొద్ది రోజులు నిందితుడు నకిలీ పోలీస్ అధికారిగా అవతారమెత్తి రాయలసీమ ప్రాంతములో జరిగిన పలు దొంగతనాల్లో అరెస్టు అయిన నిందితుల కుటుంబ సభ్యులను టార్గెట్ గా చేసుకొని వారి వద్ద దొంగ సొత్తు దాచి ఉంచారని బెదిరించి వారి నుండి బంగారం, డబ్బు దోపిడికి పాల్పడటంతో సుమారు 50 కేసుల్లో నిందితుడుని పోలీసులు అరెస్టు చేసి జైలు తరలించారు. జైలులో నిందితుడు తన వ్యవహార శైలిని మార్చుకోకుండ జైలు నుండి విడుదలైన అనంతరం కర్ణాటక రాష్ట్రంలోని బెంగుళూరు మరియు రాయలసీమ ప్రాంతాల్లో 41కి పైగా చైన్ స్నాచింగ్ లకు పాల్పడటం తో పోలీసులు మరోమారు నిందితుడి అరెస్టు చేసి జైలుకు తరలించారు ఇప్పటివరకు ఇతనిపై మొత్తం 19 కేసులు నమోదు అయి సుమారు రూ 50 లక్షలు పైగా దోపిడీకి పాల్పడగా , ఇందులో తెలంగాణ రాష్ట్రంలో 09 నేరాలు, ఆంధ్ర రాష్ట్రంలో 10 నేరాలకు పాల్పడ్డాడు. ఇందులో 8 కేసుల్లో అరెస్ట్ కాగా, మిగిలిన 11 కేసుల్లో వరంగల్ కమిషనరేట్ పరిధిలో మిల్స్ కాలనీతో పాటు 2021 సంవత్సరంలో స్టేషన్ ఘన్పూర్ అలాగే కరీంనగర్, హైదరాబాద్, రాచకొండ, రామగుండం, వికారాబాద్, జగిత్యాల, వనపర్తి లతో పాటు ఆంధ్రలోని కర్నూల్ జిల్లాలో జరిగిన 02 నేరాలలో అరెస్ట్ కాకుండా తప్పించుకు తిరుగుతున్నాడు .ఈ విధంగా బెదిరింపులకు పాల్పడుతూ దోచేసిన డబ్బును నిందితుడు ప్రస్తుతం పోలీసులు అరెస్టు చేసి విచారణలో వున్న మిగితా నిందితులతో పాటు, ప్రస్తుతం పరారీలో వున్న నిందితులతో కలసి ఆన్లైన్ బెట్టింగ్ మరియు గోవాలో కాసినో లలో జూదం ఆడటంతో పాటు గోవా, బెంగుళూరు ప్రాంతాల్లో వ్యభిచార గృహాల్లో ఖర్చు చేసేవాడని పోలీసుల విచారణలో నిందితుడు అంగీకరించాడు. ఘరానా మోసగాడిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సెంట్రల్ జోన్ డిసిపి డి.కవిత కమిషనర్ అభినందించి రివార్డులను అందజేసారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎయిడ్స్ పై అవగాహన ర్యాలీ కార్యక్రమం




**ఏటూరునాగారం,డిసెంబర్ 01(జనంసాక్షి).**స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు సోమవారం ప్రపంచ ఎయిడ్స్ వ్యాధి నిర్మూలన దినోత్సవం ను అనుసరించి ఎన్ఎస్ఎస్ యూనిట్ మరియు జంతు శాస్త్రం ఆధ్వర్యంలో ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమమును, ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ డాక్టర్ బి రేణుక అధ్యక్షం వహించి మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధిని నిర్మూలించడంలో యువత కీలక పాత్ర వహించాలని మరియు ఇది ప్రాణాంతక వ్యాధి అని విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ సిహెచ్ వెంకటయ్య మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి అనేది రోగ నిరోధక శక్తిని తగ్గించి అనేక వ్యాధులను కల్పిస్తుందని అలాగే యువత ఉద్వేగాలను అదుపులో ఉంచుకొని ప్రవర్తించాలని పేర్కొన్నారు. అనంతరం కళాశాల అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందం విద్యార్థులతో కలిసి ఎయిడ్స్ వ్యాధిని నిర్మూలించాలంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ తీయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నవీన్, జ్యోతి, ఫాతిమా, శ్రీకాంత్, సంపత్, రమేష్,, భాస్కర్ తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఎయిడ్స్ నిర్మూలన దినోత్సవం



**మహదేవపూర్: డిసెంబరు 1(జనం సాక్షి)** . ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్పిఓ డి రమేష్. డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ జన్ను విజయకుమార్ ఆధ్వర్యంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థులతో కలిసి ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ సందర్భంగా డిగ్రీ కళాశాల నుండి బొమ్మపూర్ క్రాస్ రోడ్ వారికి ప్లే కార్డులు ప్రదర్శిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ లు మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి హెచ్ఐవి అనే వైరస్ వల్ల వ్యాప్తి చెందుతుందని ఈ వ్యాధికి మందు లేదని నివారణ మాత్రమే మార్గం ఎయిడ్స్ వ్యాధి అంటువ్యాధి కాదు అక్రమ సంబంధాలు రక్త మార్పిడిల ద్వారా వస్తుందని ఈ వ్యాధి భారినపడినచో వ్యాధి నిరోధక శక్తి తగ్గి మరణిస్తారని అవగాహన కల్పించారు. ఎయిడ్స్ వ్యాధిపై జాగ్రత్తగా నివారణ నివారణ పై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల చార్జింగ్ సిహెచ్ ప్రసాద్. కళాశాల అధ్యాపకులు సమ్మయ్య శ్రీనివాస్ మహేందర్ సన్నత్ కుమార్. శ్వేత.రమ. ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ అధ్యాపక అధ్యాపకేతర బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ములుగు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్ట్రీట్ వెండర్స్‌కు గొడుగుల పంపిణీ



**ములుగు ప్రతినిధి,డిసెంబర్ 01(జనంసాక్షి).**ములుగు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ములుగు లయన్స్ క్లబ్ లోనూతనంగా చేరిన కొత్త సభ్యుల చేతుల మీదుగా ములుగు జిల్లా కేంద్రంలో స్ట్రీట్ వెండర్స్కు నీడనిచ్చే పెద్ద లయన్స్ గొడుగులను పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా ములుగు లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ దొంతి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రోడ్లపై కూరగాయలు, పండ్లు, ఇతర వస్తువులు అమ్ముకునే వ్యాపారులకు లయన్స్ పెద్ద గొడుగులు వారికి వర్షానికి ఎండకు ఉపయోగపడతాయని అన్నారు. లయన్స్ సభ్యుల సహకారంతో ఇక ముందు కూడా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు లయన్స్ క్లబ్ సెక్రటరీ చుంచు రమేష్, కోశాధికారి ఆడెపు రాజు, పి జెడ్ సి సానికొమ్మ రవీందర్ రెడ్డి, ఫాస్ట్ ప్రెసిడెండ్స్ మెరుగు రమేష్, కొండి సాంబశివ, దొంతి రెడ్డి బలరాం రెడ్డి నూతన లయన్స్ సభ్యులు సోమ నరసయ్య, డాక్టర్ ఎం రాజా, రుద్రోజు వంశీ, గంద్రత్ శ్రీధర్, పెట్టెం రాజేందర్, ములుగు లయన్స్ సభ్యులు పాల్గొన్నారు.

# పెద్ది సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిక



**చెన్నారావుపేట, డిసెంబర్ 1(జనం సాక్షి):** మండలంలోని కందిగడ్డ తండ గ్రామ కాంగ్రెస్ నాయకులు గుగులోతు కృష్ణ, గుగులోతు జాను, గుగులోతు స్వామి నాయక్, ప్రభాకర్, గ్రామ పార్టీ అధ్యక్షులు మాలోతు పాపలు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో మండల కేంద్రం లోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీలో సోమవారం చేరారు. నియోజకవర్గ అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో గ్రామాలలో బిఆర్ఎస్ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించి గులాబీ జెండాలను ఎగురవేయాలని సూచించారు. అనంతరం అమృతండ గ్రామానికి చెందిన యువ నాయకులు బోడ భీమ్ సింగ్, లావుడియా రమేష్, బిజెపి పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాల్నె వెంకన్న, మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్, బిఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అనుముల కుమారస్వామి, మండల ప్రధాన కార్యదర్శి భూక్య రవీందర్ నాయక్, ములుక సాంబయ్య కవి, సాదు నర్సింగరావు, సోషల్ మీడియా మండల ఇన్చార్జి బోడ మురళి నాయక్, తదితరులు పాల్గొన్నారు. బిఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అమ్మ రాజేష్ కు పరామర్శ...బిఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అమీనాబాద్ గ్రామానికి చెందిన అమ్మ రాజేష్ ను మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పరామర్శించారు. రాజేష్ ఇటీవల అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స తీసుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. విషయాన్ని తెలుసుకున్న ఆయన అతని నివాసానికి వెళ్లి పరామర్శించారు. అలాగే ఆరోగ్య యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.

## గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యం కావాలి

## ఎమ్మెల్సీ దండే విటల్



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో డిసెంబర్ 1 (జనం సాక్షి)** గ్రామపంచాయతీ సర్పంచుల ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలనీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విటల్ అన్నారు. సోమవారం కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా దహేగాం మండలం హత్తిని గ్రామంలో పలువురు ఎమ్మెల్సీ సమక్షంలో కాంగ్రెస్ కండువాలు కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రజా పాలనలో ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి గెలుపుకు కృషి చేయాలని గెలుపు కోసం ప్రచారం చేయాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో సిర్పూర్ నియోజకవర్గ ఆత్మ చైర్మన్ తాళ్లపల్లి శ్రీరామారావు , తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలు ఏం చేస్తున్నారనే విషయాలను తల్లిదండ్రులు గమనించాలి

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ రూరల్,డిసెంబర్1(జనం సాక్షి)**పిల్లలు ఏం చేస్తున్నారనే విషయాలను తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు గమనించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఆర్డిఓ కార్యాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. యువత తప్పుడు ఆలోచనలతో మత్తు పదార్థాలకు బానిసలు అవుతున్నారని తెలిపారు. తల్లితండ్రులకు విజ్ఞప్తి చేస్తున్నది ఏమిటంటే పిల్లలు ఏం చేస్తున్నారనే విషయాలను గుర్తించి,వారిపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. విద్యార్థులు భవిష్యత్తులో చదువుతోపాటు, కుటుంబం,ఉద్యోగాల విషయంపై దృష్టి సారించి మంచి భవిష్యత్తును పొందాలని కలెక్టర్ సూచించారు .హెచ్ఐవి,ఎయిడ్స్ వ్యాధిపై నిర్వహిస్తున్నటువంటి ర్యాలీ అందరికి మంచి అవగాహన కల్పిస్తుందని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు సమాజంలో ఎంతో అవసరమని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్,డిఎల్ఎస్ఏ కార్యదర్శి రాధిక,జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రాజేందర్,తదితరులు ఉన్నారు



# అవకాశం ఇవ్వండి



**బచ్చన్నపేట డిసెంబర్ 1 ( జనం సాక్షి):** ఒక్కసారి అవకాశం ఇచ్చి సర్పంచిగా గెలిపిస్తే గ్రామంలో ఉన్నటువంటి సమస్యలను గ్రామ ప్రజలు అందరితో చర్చించి గ్రామ అభివృ ద్ధికి పాటుపడ తానని బచ్చన్నపేట మండలంలోని నక్క వాని గూడెం బి ఆర్ ఎస్ సర్పంచి అభ్యర్థిగా పోటీ చేస్తున్న పోతుల వెంకటేష్ అన్నారు

## ఘనంగా ఎయిడ్స్ దినోత్సవం




**ఆత్మకూరు, డిసెంబర్ 1 (జనం సాక్షి)**ఆత్మకూరు మహాత్మా జ్యోతిబా పూలే పెద్దాపూర్ బాలికల పాఠశాలలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులందరూ రెడ్ రిబ్బన్ సింబల్ ధరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అనిత మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి సోకడానికి కారణం హెచ్ఐవి వైరస్ అని, ఎయిడ్స్ సోకిన వ్యక్తి ఇంజక్షన్స్ ఇంకొకరికి వాడటం ద్వారా, రక్త మార్పిడి ద్వారా, తల్లి నుండి బిడ్డకు అక్రమ శారీరక సంబంధాల వంటి చర్యల ద్వారా సంక్రమిస్తుంది. ఎయిడ్స్ సోకిన వ్యక్తులను చిన్న చూపు చూడరాదని,వారిని కూడా గౌరవించాలని,వారిని కూడా అందరిలో కలుపుకోవాలని సూచించారు. ఎయిడ్స్ వ్యాధి సోకకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులందరూ కలిసి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఎన్ సి సి విద్యార్థులు ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు.

## స్వామివారిని దర్శించుకున్న ఐటీడీఏ పిఓ



**మంగపేట డిసెంబర్ 01(జనంసాక్షి)**తెలంగాణ రాష్ట్రంలో రెండవ యాదగిరిగుట్టగా సుప్రసిద్ధి చెందిన స్వయంభువు క్షేత్రం మల్లూరు హేమాచల లక్ష్మీనరసింహస్వామి ఆలయం. సోమవారం ఏటూరునాగారం ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రా దర్శించుకొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా అర్చకులు ఆలయ సాంప్రదాయం ప్రకారం పిఓ చిత్ర మిశ్రా కు స్వాగతం పలికారు. అనంతరం వారిని స్వామివారి సన్నిధిలో వారి పేరు మీద అర్చన చేసి స్వామి వారి యొక్క విశిష్టతను వివరించి ఆశీర్వచనం నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు ముక్కామల రాజశేఖర్ శర్మ తీర్థ ప్రసాదాలను, శేష వస్త్రాలను అందజేశారు. కార్యక్ర మంలో ఆలయ అర్చకులు కారంపూడి పవనా కుమారాచార్యులు ఏడునూతన ఈశ్వరచంద్ రామానుజన్ శర్మ ముక్కామల వెంకట నారాయణ శర్మ అనిపెద్ది రాజీవ్ నాగశర్మ ఆలయ సిబ్బంది సీతారాములు, లక్ష్మీనారాయణ, మహేష్ పుల్లయ్య

## నామినేషన్ కేంద్రాన్ని సందర్శించిన సబ్ కలెక్టర్ మాయాక్ సింగ్

**మహదేవపూర్: డిసెంబర్ 1 (జనంసాక్షి)** పలిమెలమండల కేంద్రంలో రెండో విడత నామినేషన్ల స్వీకరణ సోమవారం రెండవ రోజున నామినేషన్లు దాఖల్ చేసిన అభ్యర్థులు 5 సర్పంచ్ స్థానాలకు గాను 25 వార్డు సభ్యులకు నామినేషన్లు దాఖలు చేయడం జరిగిందని రిటర్నింగ్ అధికారులు తెలిపారు. నామినేషన్లు ప్రక్రియను సబ్ కలెక్టర్ పరిశీలిం చడం జరిగింది.



## కాళేశ్వరం బీసీ జేఏసీ సంఘం నూతన కమిటీ ఏర్పాటు



**కాళేశ్వరం , డిసెంబర్ 02 , ( జనం సాక్షి)** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం బీసీ జేఏసీ సంఘం అధ్యక్షులుగా అడప సమ్మయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాళేశ్వరంలోని ప్రధాన కూడలిలో జాతీయ బీసీ సంఘం భూపాలపల్లి జిల్లా ఇంచార్జ్ విజయగిరి సమ్మయ్య, సముద్రాల తిరుపతి,జిల్లా గాండ్ల సంఘం నాయకులు వెన్నంపల్లి మహేష్ ఆధ్వర్యంలో నూతన కమిటీ నీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులు గా ఎస్ కె జానీ, గౌరవ సలహాదారు గా మెంగాని అశోక్, ఉప ప్రధాన కార్యదర్శి గా దూది శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గా మాచర్ల కిరణ్ కుమార్, గోర దేవయ్య, కంకణాల బాపు, కోశాధికారి గా బొల్లంప్రచార కార్యదర్శి గా కీర్తి శంకర్, సోషల్ మీడియా భాద్యులు గా నాగుల సంతోష్, కార్యవర్గ సభ్యులు గా సల్పల శంకరయ్య, మొగిలి, నిట్టూరి సంతోష్ , శనిగరం శంకరయ్య, జక్కం మొగిలి, పసునూటి శ్రీనివాస్ లు ఎన్నికయ్యారు.

## ప్రధానోపాధ్యాయులకు ఒక రోజు శిక్షణా కార్యక్రమం



**వరంగల్ ఎంజీఎం, డిసెంబర్ 1(జనంసాక్షి)**వరంగల్ జిల్లాలో ఎంపికైన 34 పూర్వ ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఒక రోజు శిక్షణా కార్యక్రమం జిహెచ్ఎస్ రంగశాయిపేటలో నేడు జరిగింది. వరంగల్ జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి మరియు కోర్స్ డైరెక్టర్ యు సుజన్ తేజ మాట్లాడుతూ, ఈ ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని పూర్తిగా అవగాహన చేసుకొని పూర్వ ప్రాథమిక పాఠశాలల్లో కృత్యాధార బోధన విధానంలో ఆటల పాటలతో బోధించాలని అన్నారు. ఈ పూర్వ ప్రాథమిక పాఠశాలలో ఇంస్ట్రక్టర్స్,ఆయాల నియామకం కూడా జరిగిందని, వాళ్లతో సమన్వయము తో పాఠశాలల్లో ఎన్రోల్మెంట్ పెంచాలి. త్వరలోనే ఈసీసీఈ కేంద్రాలకు టీచింగ్ లర్నింగ్ మెటీరియల్ బాక్స్ లతో పాటు కొన్ని ఆట వస్తువులు కూడా సరఫరా చేయబడుతాయని చెప్పారు. చిన్నారులకు రెండు రకాల వర్క్ బుక్స్ మరియు ఉపాధ్యాయులకు హాండ్ బుక్స్ కూడా సరఫరా చేస్తున్నామని అన్నారు. ఇటీవల శిక్షణ పూర్తి చేసుకున్న పూర్వ ప్రాథమిక ఉపాధ్యాయుల పనితీరును మీరు పరిశీలించి, అనుభవజ్ఞులైన మీరు వారికి తగు సలహాలు సూచనలను అందించాలన్నారు. దీని ద్వారా ప్రాథమిక పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రిసోర్స్ పర్సన్ ఏ.వి.ఆర్. చార్యులు, టి.శ్రీధర్ గౌడ్, బి.రాయపరెడ్డి, సిహెచ్.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిధిలో పోలీస్ యాక్ట్ అమలు

## జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం నెల రోజుల (డిసెంబర్ 1నుండి 31 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తెలిపారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తారోకోలు, నిరస నలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని, నిబంధ నలకు విరుద్దంగా డిజే వినియో గించరాదని తెలిపారు. శాతిభద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని సూచించారు. జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

# ఎయిడ్స్ డే అవగాహన ర్యాలీ



**వరంగల్ ఎంజీఎం, డిసెంబర్ 1(జనంసాక్షి):**ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వరంగల్ డాక్టర్ బి సాంబశివరావు డిఎంహెచ్ఓ వరంగల్ ఆధ్వర్యంలో కాకతీయ మెడికల్ కాలేజ్ గేటు నుండి ఐఎంఏ హాల్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం ఐఎంఏ హాల్లో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి డిస్ట్రిక్ట్ ప్రిన్సిపాల్ జడ్జి నిర్మల గీతాంబా గారు, సెకండ్ అడిషనల్ జడ్జి/ డిస్టిక్ లీగల్ సెల్ సర్వీసెస్ అథారిటీ సెక్రెటరీ శ్రీ సాయి కుమార్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు గార్లు జెండా ఊపి ర్యాలీ ప్రారంభించడం జరిగినది.ఐఎంఏ హాల్లో నిర్వహించిన ఎయిడ్స్ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ సత్య శారదా దేవి కలెక్టర్ జిల్లా మెజిస్ట్రేట్ వరంగల్ వేదిక నలంకరించిన పెద్దలందరూ కూడా జ్యోతి ప్రజ్వలన చేయడం జరిగినది.అనంతరం కలెక్టర్ జిల్లా మేజిస్ట్రేట్ వరంగల్ గారు మాట్లాడుతూ పూర్వకాలంలో కుటుంబ వ్యవస్థ సమిష్టిగా ఉండడం వలన ఆ కుటుంబంలోని సభ్యులు ఎలాంటి చెడు అలవాట్లకు గురికాకుండా చూసుకునేవారని తెలిపినారు.ఆధునిక కాలంలో మానసిక ఒత్తిడికి గురి అవుతున్న వ్యక్తులు మత్తు పానీయాలకు డ్రగ్స్ కు అలవాటు పడి క్షనికావేశంలో తప్పుడు నిర్ణయాలు తీసుకొని ఎయిడ్స్ కు గురి అవుతున్నారు. అందుకుగాను కుటుంబములోని పెద్దలు తప్పనిసరిగా వారి కుటుంబ సభ్యుల ప్రవర్తనను గమనించి వారిని సక్రమ మార్గంలో పెంచాలని సమాజానికి హానిగలుగకుండా బాధ్యత వహించాలని తెలిపినారు. ఎయిడ్స్ వ్యాధి గురించి ప్రజలలో అవగాహన కల్పించి వ్యాధి లక్షణాలు ఉన్నవారికి తగిన పరీక్షలు చికిత్సలు అందించి వారిని సమాజంలో మంచి పౌరులుగా జీవించడానికి అందరూ సహకరించాలని కోరినారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు కార్యక్రమానికి ముందు జిల్లాలో ఉన్న ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పై తీసుకుంటున్న చర్యల గురించి అవగాహన కార్యక్రమాల గురించి తెలిపినారు.ఎయిడ్స్ వ్యాధి ముందుగా హెచ్ఐవి తో ప్రారంభమవుతుందని ఇది సోకడానికి ప్రధాన కారణాలు సురక్షితముగాని లైంగిక సంబంధాలు, కలుషితమైన సూదులు, సిరంజీవలు, రక్తము మార్పిడి ,హెచ్ఐవి కలిగిన తల్లి నుండి బిడ్డకు సోకే ప్రమాదాలు ఎక్కువగా ఉంటాయని వివరించినారు. డాక్టర్ హరి చందర్ రెడ్డి ఎంజీఎం సూపరింటెండెంట్ మాట్లాడుతూ హెచ్ఐవి పైన అవగాహన కల్పించాలని హెచ్ఐవి సోకిన వారికి వివిధ రకాల వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఎక్కువగా ఉంటుంది.కాబట్టి తగిన చికిత్సలు తీసుకొని ఇతర వ్యాధులకు గురికాకుండా ఉండాలని కోరినారు.డాక్టర్ లక్ష్మీదేవి సి కె ఎం సూపరింటెండెంట్ మాట్లాడుతూ గర్భం దాల్చిన ప్రతి స్త్రీలకు హెచ్ఐవి పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నామని ఎవరైనా వ్యాధిగ్రస్తులు ఉన్నట్లయితే వారికి తీసుకోవలసిన జాగ్రత్తల పైన అవగాహన కల్పించి తగిన చికిత్సలు అందిస్తున్నామని తెలిపినారు.డాక్టర్ సూర్య ప్రకాష్ సీనియర్ వైద్యాధికారి మాట్లాడుతూ ఐ సి టి సి, పి పి టి సి టి లలో ఉచితముగా పరీక్షలు నిర్వహించి తగిన సూచనలు సలహాలను ఇస్తూ వారికి చికిత్స అందిస్తున్నామని విద్యార్థినీ విద్యార్థులకు ఎయిడ్స్ పైన అవగాహన కార్యక్రమాలను నిర్వహించడంలో వరంగల్ జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సిబ్బంది ప్రయత్నం చేస్తూ తగిన ఫలితాలు రాబట్టి ఎయిడ్స్ వ్యాధి విస్తరించకుండా చేస్తున్నారని తెలిపినారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖలోని ,జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, వివిధ ఎన్జీవో సంఘాలలోని సభ్యులకు, ఎయిడ్స్ నియంత్రణ కొరకు ఉత్తమ ప్రతిభ కనపరిచిన ఉద్యోగస్తులకు ఎన్జీవో సంఘాల సభ్యులకు ప్రశంసా పత్రికల ద్వారా సన్మానించడం జరిగినది.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ మోహన్ సింగ్, డాక్టర్ విజయకుమార్ , డాక్టర్ ఉదయ్ రాజ్,డాక్టర్ వంశీకృష్ణ, ఐఎంఏ జనరల్ సెక్రెటరీ డాక్టర్ అజీజ్ అహ్మద్,పల్లె దావకాన వైద్యాధికారులు, డిప్యూటీ డెమో, సిబ్బంది, వరంగల్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సిబ్బంది డి పి ఎం సుధాకర్ డిఐఎస్ రామకృష్ణ ఎన్జీవోస్ సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్, వర్డ్ ట్రక్కర్స్, వర్డ్ మైగ్రేట్స్, ఆర్ డి ఎం ఎం, మారి వరంగల్, మారి టు ,కరుణమిత్ర పీపుల్స్ సొసైటీ, లింకు వర్కర్స్, వన్ స్టాప్ సెంటర్, ఎంజీఎం విద్యార్థులు పాల్గొన్నారు.

# చిన్నారి హత్య కేసు చేధించిన పోలీసులు



**మంచిర్యాల ప్రతినిధి డిసెంబర్ 1 (జనంసాక్షి)** బాలిక మిస్సింగ్ హత్య కేసును పోలీసులు చేధించి , నిందితులను అరెస్టు చేశారు. నంబాల గ్రామానికి చెందిన శనిగారపు బాపు , ఉపారపు సతీష్ అనే నిందితులు ఫోన్ మాట్లాడుకొని కలిసి దూరంగా ఎక్కడికైనా పారిపోదామని ప్రయత్నిస్తున్న నేపథ్యంలో పోలీసులు పట్టుకున్నట్లు మంచిర్యాల డిసిపి భాస్కర్ తెలిపారు.సోమవారం నాడు మంచిర్యాల జిల్లా దండేపల్లి పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోమంచిర్యాల డిసిపి భాస్కర్ మాట్లాడుతూ...బాలిక మిస్సింగ్, హత్య కేసు ఛేదించడం లో మంచిర్యాల ఏసీపీ ఆర్ . ప్రకాష్ ఆధ్వర్యం లో నాలుగు బృందాలు సీఐ లక్షెట్టిపేట రమణమూర్తి , ఎస్ ఐ దండేపల్లి తాహేశీనుద్దీన్,లక్షెట్టిపేట సురేష్, ఎస్ ఐ జన్నారం అనూష ఆధ్వర్యంలో టీమ్ దర్యాప్తు చేసి నిందితులను పట్టుకున్నారని తెలిపారు. నవంబర్ 27 ప్రొద్దున బాధితురాలి శవం కొక్కెర మల్లయ్య బావిలో తేలిందని తెలిపారు .శనిగారపు బాపు , ఉపారపు సతీష్ ఫోన్ మాట్లాడుకొని కలిసి దూరంగా ఎక్కడికైనా పారిపోదామని వాళ్ళు ఇద్దరు ద్వారకా గ్రామ శివారులో కలుసుకొని వారి యొక్క మోటార్ సైకిళ్ళ పై మాదాపూర్ నుండి మ్యాదరిపేట వైపు వచ్చేటప్పుడు సోమవారం రోజున మాదాపూర్ లోని శ్రీ సిద్ధి వినాయక హనుమాన్ టెంపుల్ మాదాపూర్ రోడ్డు వద్ద పోలీస్ లు వారిని పట్టుకొని పోలీస్ స్టేషన్ తరలించి అరెస్ట్ చేయడం జరిగిందని తెలిపారు. నిందితుల వద్ద నుండి యొక్క 2 మొబైల్ ఫోన్లు, 2 మోటార్ సైకిళ్ళు, బట్టలు, 2-ఖాళి క్వార్టర్ మద్యం సీసాలు, హుల్కీ ఫుల్కీ చిప్స్ పాకెట్, బాధితురాలి 2 గాజులు, ఒక పట్టాగొలుసు స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. నిందితులు బ్యాండ్ పని చేసుకుంటూ జీవిస్తారని, శనిగారపు బాపు కి 20 సం ల క్రితం పెళ్లి జరిగినది. సుమారు 06 సం ల క్రితం అతని బార్య చనిపోయింది. తన కూతురు కొడుకు కూడా అతన్ని వధిలేశారు. ఉపారపు సతీష్ అనునతనికి కూడా గత 5 సం సం ల క్రితం పెండ్లి జరిగి, పెండ్లి అయిన 2 సంసం. ల తర్వాత అతనికి తన బార్యతో విడాకులు అయినది. నవంబర్ 24 రోజున శనిగారపు బాపు, ఉప్పారపు సతీష్ ఇద్దరు కలిసి బయట చింత చెట్టు కింద ఆడుకుంటున్న బాదితురాలిని నోరు మూసి ఎత్తుకొని దగ్గర లో పత్తి చేనులో క్రింద పండబెట్టి ఒకరి తర్వాత ఒకరు బాధితురాలిని బలవంతగా అనుభవించినారు. బాధితురాలితో బలవంతగా కామ కోరిక తీర్చుకున్న తర్వాత బాధితురాలిని బయటకు వస్తే ఎవరకైనా చెప్పుతదనే భయంతో ఆమెను చంపాలనే ఉద్దేశ్యంతో ఆమె గొంతు దగ్గర గట్టిగా నొక్కి, తర్వాత ప్రక్కనే ఉన్న కొక్కెర హరీష్ వాళ్ళ యొక్క వ్యవసాయ బావిలో పడేసినారని పేర్కోన్నారు .ఈ కేసు ఛేదించడం లో కృషి చేసిన మంచిర్యాల ఏసీపీ ఆర్ . ప్రకాష్ ఆధ్వర్యం లో నాలుగు బృందాలు సీఐ లక్షెట్టిపేట రమణమూర్తి , ఎస్ ఐ దండేపల్లి తాహేశీనుద్దీన్,లక్షెట్టిపేట సురేష్, ఎస్ ఐ జన్నారం అనూష , హెడ్ కానిస్టేబుళ్లు గౌస్, గంగ నాయక్, వసంత్, జహీర్, ఆనంద్ , కానిస్టేబుళ్లు లను డీసీపీ అభినందించారు.

# అవాంఛనీయ చర్యలపై కఠిన చర్యలు

## రామకృష్ణాపూర్ ఎస్సై రాజశేఖర్



**రామకృష్ణాపూర్, డిసెంబర్ 01(జనంసాక్షి):** గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నేపథ్యంలో ప్రస్తుతం ఎలక్షన్ కోడ్ అమల్లో ఉందని ఎస్సై జి. రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భంలో సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టడం, ఇతర వర్గాల మనోభావాలను దెబ్బతీయడం, గొడవలకు దారితీసే వ్యాఖ్యలు చేయడం కఠినంగా నిషేధించబడిందన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎన్నికల సమయంలో అవాంఛనీయ ఘటనలు సృష్టించిన వారిపై ఎలక్షన్ కేసులు నమోదు చేస్తామని, ఈ కేసులు ఎన్నికల తర్వాత కూడా స్టేషన్ రికార్డ్‌లో కొనసాగుతాయని స్పష్టం చేశారు. ప్రచార కార్యక్రమాల కోసం సంబంధిత అధికారుల అనుమతి తప్పనిసరి అని, ప్రచారంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.గ్రామపంచాయతీ ఎన్నికలు పార్టీలకు అతీతంగా జరుగుతాయని, వ్యక్తిగత విమర్శలు చేయకుండా శాంతి భద్రతలకు సహకరించాలని ఆయన కోరారు. అభ్యర్థులు, ప్రజలు పోలీసులకు పూర్తిగా సహకరించాలని ఎస్సై రాజశేఖర్ సూచించారు.

# నామినేషన్ల స్వీకరణలో పొరపాట్లకు తావు లేకుండా చర్యలు చేపట్టాలి :కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్ ప్రతినిధి, డిసెంబర్ 1 (జనంసాక్షి):** నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ నుపకడ్బందీగా నిర్వహించాలని, తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ సత్య శారద సూచించారు. గ్రామ పంచాయతీ రెండవ విడత ఎన్నికలకు సంబంధించి దుగ్గొండి మండలంలోని శివాజీనగర్ లతో పాటు గీసుగొండ మండలంలోని కోనాయిమాకుల, మచ్చాపూర్ లలో గ్రామ పంచాయతీలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. నామినేషన్ల స్వీకరణ తీరును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని, మొదటి అంకమైన నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా చేపట్టాలని అన్నారు. నామినేషన్ కేంద్రాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలు పరిశీలించారు. రెండవ విడత నామినేషన్ల ప్రక్రియ చివరి రోజున ఎక్కువ మంది నామినేషన్లు దాఖలు చేసే అవకాశం ఉన్నందున, అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. చివరి సమయంలో ఏదైనా పొరపాటు జరిగితే నామినేషన్ తిరస్కరణకు గురవుతుందని, అందుకని అభ్యర్థులు ముందు జాగ్రత్త వహించాలన్నారు. ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, అభ్యర్థులకు ఏమైనా సందేహాలు ఉంటే హెల్ప్ డెస్క్ ను సంప్రదించాలని సూచించారు. ఉదయం 10.30 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని తెలిపారు. కలెక్టర్ వెంట జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి, దుగ్గొండి మండలంలో స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు, ఎంపీడీవో అరుంధతి ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

# నూతన డీసీసీ అధ్యక్షుడిని సన్మానించిన శ్రీహరి రావు



**నిర్మల్ బ్యూరో, డిసెంబర్01,( జనంసాక్షి)** కాంగ్రెస్ పార్టీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ని మాజీ అధ్యక్షులు, నిర్మల్ నియోజకవర్గం ఇంచార్జ్ కూచాడి శ్రీహరి రావు సోమవారం ఘనంగా సన్మానించారు. వ్యక్తిగత పర్యటన నిమిత్తం అమెరికాలో ఉన్నందున డీసీసీ అధ్యక్షులను సోమవారం సత్కరించినట్టు తెలిపారు. రాష్ట్రంలో ఇంద్రమ్మ సర్కార్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచే అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు

# నిఘా నేత్రాలకే రక్షణ కరువు

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**భూపాలపల్లి పట్టణంలో నిఘా నేత్రాలకే రక్షణ కరువైంది. పట్టణంలోని జవహర్ నగర్ కాలనీలో కాలనీవాసులు ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ఈ మేరకు వచ్చిన ఫిర్యాదు మేరకు భూపాలపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తు సమయంలో సీసీ ఫుటేజ్‌లు, సాంకేతిక ఆధారాలు పరిశీలించగా, సిసి కెమెరాలను అదే కాలనీకి చెందిన ముగ్గురు వ్యక్తులు మహమ్మద్ సోను, మారాయి శివచరణ్, బొప్ప అఖిల్ లు ఎత్తుకెళ్లినట్లుగా పోలీసులు గుర్తించారు. వారిపై ఇప్పటికే కేసు నమోదు చేసి మరింత దర్యాప్తును కొనసాగిస్తున్నామని భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్ తెలిపారు.కాలనీవాసులు ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ధ్వంసం చేయడం, దొంగిలించడం లేదా అవి పనిచేయకుండా చేయడం వంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు. పౌరుల భద్రత కోసం ఏర్పాటు చేసే సీసీ కెమెరాల రక్షణలో అందరూ సహకరించాలని ఆయన కోరారు.

# హిల్ట్ పాలసీ జిఓ రద్దుపై గవర్నర్‌కు మెమోరాండం

- అందించిన రాష్ట్ర బీజేపీ నాయకులు
- కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 7న నిరసన దీక్ష



**నిర్మల్ బ్యూరో,డిసెంబర్1(జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన హిల్ట్ పాలసీ జీవో 27 ను రద్దు చేయాలని రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావ్ అధ్యక్షతన బీజేఎల్పీ నేత,ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి,ఎమ్మెల్సీ లు,రాష్ట్ర బీజేపీ నాయకులు కలిసిఆడ సోమవారం గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు మెమోరాండం అందించారు.ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హిల్ట్ పాలసీ పేరిట భారీ కుంభకోణానికి తెరలేపిందని ఏకంగా 6.30 లక్షల కోట్ల భారీ కుంభకోణం చేస్తున్నారని ఆరోపించారు.దీనిద్వారా ఓ ఆర్ ఆర్ లోపలి దాదాపు 9292 ఎకరాల భూమిని ఎస్ఆర్ఓ వాల్యూ లో 30 శాతానికే కట్టబెట్టి లక్షల కోట్ల కుంభకోణం చేస్తున్నారని ఆరోపించారు.ఈ జీవోను తక్షణమే రద్దు చేయాలని తెలిపారు.ఏ ఒక్క హామీని నెరవేర్చని ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా,హిల్ట్ పాలసీ జీవో కి వ్యతిరేకంగా జిహెచ్ఎంసి పరిధిని పెంచుతూ తెచ్చిన జీవో కి వ్యతిరేకంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల7వ తేదిన పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. నిర్వహిస్తున్నటువంటి కార్యక్రమంలో పెద్ద ఎత్తున బీజేపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ లు మల్క కొమురయ్య,అంజి రెడ్డి,రాష్ట్ర బీజేపీ నాయకులు గౌతంరావు,వీరేందర్ గౌడ్, వేముల అశోక్,ఎన్.వి సుభాష్,శంకర్ యాదవ్,రాధ,ధీరజ్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో పోటీ చేస్తున్నట్లు దుష్ప్రచారం



**కాళేశ్వరం , డిసెంబర్ 02 , ( జనం సాక్షి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం లో ధృవీకరణ పత్రాలతో వెన్నపురెడ్డి వసంత మోహన్ రెడ్డి పోటీ చేస్తున్నారని బీసీ నాయకులు సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని కాళేశ్వరం బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు లేతకరి ఆనంద్ తెలిపారు. గతంలో 2014లో ఎంపీటీసీ బీసీ రిజర్వేషన్ వచ్చినప్పుడు ఇప్పుడు మాట్లాడిన బీసీ నాయకులే దగ్గరుండి ప్రచార కార్యక్రమాలు ముందుండి నడిపించి గెలిపించారు కదా అని ప్రశ్నించారు. అప్పుడు లేని బిసి సంఘాలు ఇప్పుడు ఎక్కడ నుంచి వచ్చాయని ఇప్పుడు ఆయన ఓసి అని ఎలా గుర్తుకొచ్చిందని అప్పుడు ఎందుకు గుర్తుకు రాలేదు అని ఆయన ప్రశ్నించారు. కాళేశ్వరం గ్రామానికి మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధి పనులు, ప్రజల్లో విశ్వసనీయత పెరగడం, ఆదరణ అభిమానం ఎక్కువ ఉండడంతో ఈసారి అతనే గెలుస్తాడని కొంతమంది నాయకులు అతన్ని విజయాన్ని ఆపడానికి ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఎంత తప్పుడు ప్రచారాలు చేసిన అతన్ని విజయాన్ని ఎవరు ఆపలేరని అతన్ని ప్రజల నుండి దూరం చేయలేరు అని అన్నారు.



## గ్రామపంచాయతీ ఆర్వో కేంద్రాన్ని కేంద్రాన్ని పరిశీలించిన ఎంపీ ఓ

**సారంగాపూర్,డిసెంబర్1(జనం సాక్షి) :** నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం తాండ్ర,స్వర్ణ గ్రామ పంచాయతీ రెండో విడత ఎన్నికల నామినేషన్ కేంద్రాల లను, సోమవారం పరిశీలించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆర్ఓ కేంద్రం, ఎంపీఓ అజీజ్ ఖాన్ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ హెల్ప్ డెస్క్, గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆర్ఓ కేంద్రాన్ని పరిశీలించి, అధికారులకు సూచనలు చేశారు.

## ఎయిడ్స్‌కు నివారణ ఒక్కటే మార్గం

**జీవశాస్త్ర బోధకురాలు సునీత**

గూడూరు,నవంబర్01(జనంసాక్షి):ఎయిడ్స్ కు నివారణ ఒక్కటే మార్గమని జీవశాస్త్ర బోధకురాలు సునీత అన్నారు.ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా సోమవారం గూడూరు మండల కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్ బాలుర పాఠశాలలో విద్యార్థులకు అవగాహనా కల్పించారు. ఈసందర్భంగా సునీత మాట్లాడుతూ 8,9,10 తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఎయిడ్స్ వ్యాధి అవగాహన,ప్రత్యేకమైన తరగతి ఏర్పాటు చేసి,ఎయిడ్స్ వ్యాధి ని కలిగించే కారకాలు, వ్యాపించే మార్గాలు,నివారణ పద్ధతులు, వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండేందుకు తీసుకోవలసిన విధి విధానాలు,ప్రస్తుత సమాజంలో వ్యాధిగ్రస్తుల జీవన స్థితిగతులు,కౌమార దశలో బాలబాలికలు విలువలతో కూడుకున్న జీవనాన్ని అవలంబించుటకు కావలసిన కౌశలాలు ,మొదలగు వివరాణాత్మకమైన విషయాలను విద్యార్థులకు తెలియచేశారు.ఈ వ్యాధికి చికిత్స లేదని, నివారణ ఒక్కటే మార్గమని,సమాజంలో గల చెడుపట్ల ఆకర్షితులు కావద్దని,జాగరతులను కలిగి జీవించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు బి.సదాశివ, పి హరి శంకర్ ,ఎం. శరత్ బాబు, జి.శ్రీనివాస్, ఎం.శ్రీధర్, వి.రాజు,జి. వెంకటేశ్వర్లు, బి.యాక లక్ష్మి, బి.సులోచన, టి.సంధ్యారాణి, ఈ.సంధ్యా రాణి, జి.వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## టీయుడబ్ల్యుజే(ఐజేయు) పోస్టర్ ఆవిష్కరణ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి): :** జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 3న హైదరాబాద్ లోని మాసబ్ ట్యాంక్ వద్ద గల రాష్ట్ర సమాచార కార్యాలయం ముందు మహాధర్నా పోస్టర్ ను సోమవారం టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా ప్రధాన కార్యదర్శి సామంతుల శ్యామ్, రాష్ట్ర హెల్త్ సెక్రటరీ సామల శ్రీనివాస్ ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించడంలో విఫలం చెందిందని, జర్నలిస్టులకు హెల్త్ కార్డులు, అక్రిడేషన్లతో పాటు ఇంటి స్థలాలు ఇవ్వడంలో నిర్లక్ష్యం వహిస్తుందని విమర్శించారు. ఈ నేపథ్యంలో ఈ నెల 3 వ తేదీన టీయూడబ్ల్యూజే(ఐజేయు) యూనియన్ ఆధ్వర్యంలో జరిగే మహాధర్నా లో భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఈసీ మెంబర్ ఏట వీరభద్రస్వామి, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో వైద్య శిబిరం



**ఖానాపూర్ డిసెంబర్ 01 (జనం సాక్షి) :** పట్టణంలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. సోమవారం బాలాశక్తి హెల్త్ క్యాంపు నిర్వహణలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి మాత్రలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులతో పాటు పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ పార్టీలో చేరిన తీర్పెల్లి బిఆర్ఎస్ నాయకులు

**ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సమక్షంలో చేరిక**



**నిర్మల్ రూరల్, డిసెంబరు1(జనం సాక్షి):** లక్ష్మణచందా మండలం తీర్పెల్లి గ్రామానికి చెందిన తాజా మాజీ ఉప సర్పంచ్ సుంచు లింగన్న,మాజి వార్డు మెంబర్లు బొమ్మెన రవి,దేవోళ్ల సురేష్, పలువురు బిఆర్ఎస్ నాయకులు మోహన్,సుధాకర్, రాజేశ్వర్, రవి, సురేష్, రజినీకాంత్, గంగాధర్, లింగన్న, బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సమక్షంలో సోమవారం భారతీయ జనతా పార్టీ లో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చిన్నయ్య,నాయకులు భూపాల్ రెడ్డి, అద్వాల రమేష్,ముత్యం రెడ్డి,గంగన్న,సాయన్న, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిక

**ఖానాపూర్ డిసెంబర్ 01 (జనం సాక్షి) :** కడెం మండలంలోని లింగాపూర్ గ్రామానికి చెందిన పలువురిని ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సోమవారం నియోజకవర్గ కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు ప్రభుత్వ పనితీరుకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరేమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పడిగల భూషణ్, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి లతోపాటు నాయకులు రాజేశ్వర్ రెడ్డి, లచ్చన్న, నారాయణ, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

